



## కల్లలవుతున్న యువత డాలర్ కలలు


# జర్నలిస్ట్ వార్త

TELTEL/2023/87607

అనుక్షణం ప్రజల పక్షం...

తెలుగు దిన పత్రిక








సంపుటి - 1 సంచిక - 356 శుక్రవారం 7 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## అక్రమ వలసదారుల తరలింపు కొత్తేమీ కాదు



అక్రమ వలసదారులను భారత్ కు తిప్పి పంపిన అమెరికా

రాజ్యసభలో ప్రకటన చేసిన కేంద్ర విదేశాంగ మంత్రి: జై శంకర్

2009 నుంచి ఇలాంటి బహిష్కరణలు జరుగుతూనే ఉన్నాయని వెల్లడి

2లో



### స్థానిక ఎన్నికల్లో

# విజయమే లక్ష్యంగా దూసుకెళ్లాలి

## సిఎల్పి భేటీలో ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ దిశానిర్దేశం

**బిసి కులగణన, ఎస్సీ వర్గీకరణలపై ప్రజలకు వివరించాలి**

**విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాల్సిందే**

**స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవాలపై దృష్టి సారించండి**

**సమస్యలు ఉంటే నేరుగా నాతో చెప్పకోండి**

హైదరాబాద్,పిబ్రవరి6(జర్నలిస్ట్ వార్త):
స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కొత్త, పాత నేతలు సమన్వయంతో సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల్లో కొత్త పాత నేతలు సమన్వయంతో సాగితేనే స్థానిక సంస్థల్లో పాగా వేయగలమని సూచించారు. కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా బీసీ కులగణన చేపట్టామని, ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతా చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టేందుకు



ఉత్తర తెలంగాణలో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేద్దామని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన ప్రాభవాన్ని నిలబెట్టుకోవాలని, ప్రతీ స్థాయిలో విజయాన్ని సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. అలాగే సమస్యలపై ఎమ్మెల్యేలు నేరుగా తనను కలుసుకోవచ్చని అన్నారు. **మిగతాది** 2లో...

## కేంద్ర కేబినేట్ ముందుకు కొత్త ఆదాయచట్టం



2లో.

నేటి కేబినేట్ ఆమోదం అనంతరం పార్లమెంట్‌కు

## మొదటి భర్తతో విడాకులు తీసుకోకున్నా.. రెండో భర్త నుంచి భరణానికి భార్య అర్హురాలే

తెలంగాణ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేసిన పిటిషనర్

ఆమెకు అనుకూలంగా తీర్పు చెప్పిన సుప్రీంకోర్టు

సెక్షన్ 125 క్రిమినల్ ప్రొసీజర్ ప్రకారం భరణానికి ఆమె



2లో

## తీన్మార్ మల్లన్నకు టిపిసిసి షోకాజ్ నోటీసులు



2లో.

## విసిల నియామకంలో యూజిసి పెత్తనం సరికాదు

విద్యార్థుల ప్రయోజనాలకు ఇది విఘాతం

కేంద్రమంత్రికి కెటిఆర్ వినతి పత్రం అందచేత

ఎన్‌హెచ్ 365 పొడిగించాలని గడ్కరీకి కెటిఆర్ వినతి



2లో

## దేశంలో కాంగ్రెస్

# కులచిచ్చు

## రాజ్యసభలో ప్రధాని మోడీ

**అధికారంలో ఉన్నన్నాళ్లు ఒబిసి కమిషన్‌నుపట్టించుకోని కాంగ్రెస్**

**మేము వచ్చాకే కమిషన్‌కు చట్టబద్ధ హెూదా**

**ఆర్థికంగావెనుకబడిన వారికి 10% రిజర్వేషన్లు మేమేఇచ్చాం**

న్యూఢిల్లీ:పిబ్రవరి6(జర్నలిస్ట్ వార్త):
బిజెపి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్' కోసం పనిచేస్తోందని ప్రధాని నరేం ద్ర మోడీ గురువారం అన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందన్నారు. రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చల్లో పాల్గొన్న ఆయన 'కాంగ్రెస్ రాజకీయాల్లో కుటుంబానికి ప్రాధాన్యత ఇస్తారని, కానీ బిజెపి జాతికి



ప్రాధాన్యత ఇ స్తుంది' అన్నారు. 'ఐదారు దశాబ్దాల వరకు ప్రజలకు ప్రత్యామ్నాయ మోడల్ లేదు. 2014 తర్వాతే దేశం ఓ కొత్త మోడల్‌ను చూసింది. అది బుజ్జగింపు ఆధారమైనది కాక అందరికీ సంతృప్తిని కలిగించేది(సంతుష్టీకరణ్)' అని వివరించారు.
**మిగతాది** 2లో...

## కెసి వేణుగోపాల్‌తో సిఎం రేవంత్‌రెడ్డి భేటీ

న్యూఢిల్లీ:పిబ్రవరి6(జర్నలిస్ట్ వార్త):
ఢిల్లీ వెళ్లిన సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీతో కలిసి ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌తో గురువారం రాత్రి భేటీ అయ్యారు. ఎస్సీ వర్గీకరణ, పిసిసి కూర్పు, రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు, స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు కులగణన గురించి కెసి వేణుగోపాల్‌తో వారు చర్చించారు. ఈ సమావేశంలో పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపిలు పాల్గొన్నారు. నేడు ఏఐసిసి అగ్రనేతల రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గేతో సిఎం రేవంత్‌రెడ్డి భేటీ కానున్నారు.



## కులగణనపై విపక్షాల విమర్శలు తిప్పికొట్టాలి

**పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నాం**

**పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం**

**ఈ నెలలోనే రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం**

**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి**



# స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా దూసుకెళ్లాలి

(మొదటి పేజీ తరువాయి)
గురువారం హైదరాబాద్‌లోని ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఎమ్మెల్యేలు పూర్తి స్థాయిలో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో కాంగ్రెస్ బలాన్ని పెంపొందించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో అధిక సంఖ్యలో ఏకగ్రీవ విజయం సాధించే బాధ్యత ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు నిదర్శనంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, ఆలయాల అభివృద్ధి, వివిధ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడం, నిధుల కేటాయింపు కోసం తక్షణమే సంబంధిత మంత్రులను కలవాలని సూచించారు. స్థానిక సంస్థల పదవుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ఇది పార్టీ సిద్దాంతాలకు అనుగుణంగా ఉండేలా, బీసీ వర్గాలకు న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యేలను ఆదేశించారు. బీసీ నాయకత్వాన్ని ముందుకు తేవడానికి, వారికి అధికారంలో మద్దతుగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని సీఎం పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల విజయమే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో మరింత దృఢంగా నిలిచేలా చేస్తుందని, అందుకే ప్రతి నియోజకవర్గం స్థాయిలో సమర్థవంతమైన ఎన్నికల ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రజలకు చేరువగా ఉంటూ ప్రభుత్వ పథకాలను గట్టిగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యేలకు సూచించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీ విజయానికి శ్రమించాలని, ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. బీసీ కులగణను శాస్త్రీయంగా చేపట్టామని, దీనిపై ప్రతిపక్షాలు లేనిపోని అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని, ప్రతి ఎమ్మెల్యే నియోజకవర్గాల స్థాయిలోనే కౌంటర్ అటాక్ చేయాలని సూచించారు. అదే విధంగా ఎస్సీ వర్గకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, చెప్పామని, దానిని అమలు చేసి చూపామని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వివరించేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఈ మేరకు సమావేశంలో నిర్ణయించారని సమాచారం. దీంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపైనా చర్చ జరిగింది. ఎమ్మెల్యేలు ఏమైనా సమస్యలుంటే తన వద్దకు వచ్చి నేరుగా చెప్పుకోవచ్చని సీఎం చెప్పారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలను, గ్యారెంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలపై ప్రతిపక్షాలు లేని పోని అపోహలు సృష్టిస్తున్నాయని, అదే స్థాయిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా కౌంటర్ ఇవ్వాలని సూచించినట్టు సమాచారం. ఇదలావుంటే ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన సీఎల్పీ సమావేశానికి బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావు, గూడెం మహిపాల్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాశ్ గౌడ్, సంజయ కుమార్, కృష్ణమోహన్ రెడ్డి, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరు కాలేదు. అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేయడం, కేసు సుప్రీంకోర్టులో ఉండటం.. టెక్నికల్‌గా ఏ సమస్యా రాకుండా ముందు జాగ్రత్త చర్యలగా వీరు గైర్హాజరైనట్టు సమాచారం.స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దాదాపు ఐదున్నర గంటల పాటు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరిగిన సమావేశానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు,
ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు హాజరయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణనపై విపక్షాల విమర్శలు తిప్పికొట్టాలి

**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి**



హైదరాబాద్,ఫిబ్రవరి6(జర్నలిస్ట్ వార్త): కులగణనపై విపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని వాటిని తిప్ఇకొట్టాలని కాంగ్రెస్ నిర్ణయించిందని పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఎమ్మెల్యేలకు సూచించామని అన్నారు. పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నట్లు వెల్లడించారు. పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం. రాష్ట్ర ఆదాయం, అప్పులు, వ్యయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించాం. ఫిబ్రవరిలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం. బహిరంగ సభలకు అధిష్ఠానం నేతలను ఆహ్వానించేందుకే దిల్లీ వెళ్తున్నాం. ఎమ్మెల్యేలు డిన్నర్ సమావేశాలు నిర్వహించుకోవటం తప్పేమీ కాదని కూడా అన్నారు. సీఎల్పీ సమావేశం ముగిసిన అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వే, బడ్జెట్ అంశాలపై ప్రధానంగా చర్చించామని తెలిపారు.'స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించాం. సమావేశంలో ఎమ్మెల్యేలు కూడా వారి అభిప్రాయాలు చెప్పారు. పథకాలను ప్రజలకు వివరించాలని సీఎం సూచించారు. సుమారు మూడు గంటలకు పైగా సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించామని అన్నారు. ఈ క్రమంలో సమావేశంలో చర్చించిన అంశాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. .స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొదటిసారిగా కులగణన చేపట్టామని... రాహుల్ గాంధీ ఆశయం మేరకు పరిపూర్ణంగా సర్వే చేసి ఎవరు ఎంత సంఖ్యలో ఉన్నారో తేల్చామని అన్నారు. వాస్తవాలు తెలియక బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ బీసీ సంఘాలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. చాలా అంశాలపై సీఎల్పీ సమావేశం జరిగిందని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై డిప్యూటీ సీఎం భట్టి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని అన్నారు. సూర్యాపేటలో కులగణన జరిగిన తీరుపై బహిరంగ సభ నిర్వహించ నున్నామని.. ఈ సభకు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలను ఆహ్వానించటానికి ఢిల్లీ వెళ్తున్నామని అన్నారు. ఈ సమావేశం ద్వారా ఎమ్మెల్యేలకు ఉన్న అనుమానాలు నివృత్తి చేశామని అన్నారు. బీజేపీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకే కేటిఆర్ ఢిల్లీ వెళ్లారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

# విసిల నియామకంలో యూజిసి పెత్తనం సరికాదు

**విద్యార్థుల ప్రయోజనాలకు ఇది విఘాతం**
**కేంద్రమంత్రికి కెటిఆర్ వినతి పత్రం అందచేత**
**ఎన్‌హెచ్ 365 పొడిగించాలని గడ్కరీకి కెటిఆర్ వినతి**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి6(జర్నలిస్ట్ వార్త): యూజీసీ నూతన మార్గదర్శకాలపై తమ అభిప్రాయాలను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు నివేదించినట్లు మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ఆయన దిల్లీలో మీడియాతో మాట్లాడారు. తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు కేంద్ర మంత్రిని కలిసినట్లు చెప్పారు. రాష్ట్ర వర్సిటీల్లో సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా కొత్త మార్గదర్శకాలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. 'నూతన నిబంధనల వల్ల ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు నష్టం జరుగుతుంది. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం అధీనంలోకి తీసుకోవాలనుకుంటున్నారు. యూజీసీ నిబంధనల అభ్యంతరాలపై 6 పేజీలతో నివేదిక ఇచ్చాం. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని విన్నవించాం. మరోవైపు ఎన్‌హెచ్-365బి రహదారిని పొడిగించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరామని కేటీఆర్ తెలిపారు. కెటిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నేతల బృందం ఢిల్లీలో కేంద్రమంత్రులను కలిసింది. యూజీసీ ముసాయిదా నిబంధనలపై కేంద్రానికి బీఆర్ఎస్ నేతలు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వినతిపత్రం సమర్పించింది. ఆ తర్వాత 365బీ జాతీయ రహదారిని సూర్యాపేట-సిరిసిల్ల రహదారిని కోరుట్ల వరకు విస్తరించాలంటూ నితిన్ గడ్కరీని కోరింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. యూజీసీ నిబంధనల పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు. నూతన నిబంధనలతో విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. మా అభిప్రాయాలు తెలియజేసేందుకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసినట్లు తెలిపారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను రాష్ట్ర గవర్నర్ల ద్వారా కేంద్రం నియంత్రించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరూద్ధమన్నారు. సెర్చ్ కమిటీల బాధ్యతలను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తూ.. కొత్త నిబంధనలు రూపొందించారని.. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం తమ ఆధీనంలోకి తీసుకోవాలని అనుకుంటుందని ఆరోపించారు. నూతన నిబంధనలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. యూజీసీ నిబంధనలపై అభ్యంతరాలను ఆరు పేజీలతో నివేదిక కేంద్రమంత్రికి ఇచ్చినట్లు వివరించారు. నిబంధనలను సవరించాలని మంత్రిని కోరామన్నారు. ఇలా సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని చెప్పామన్నారు. అలాగే, జాతీయ రహదారి 365బీని పొడిగించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరామన్నారు. ఇక పార్టీ పిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పడాల్సిందేనన్నారు. అనర్హత వేటు పిటిషన్లపై న్యాయవాదులతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు.

# 12 నుంచి మినీ మేడారం జాతర

**4 రోజులపాటు జాతర సంబురాలు**
**పటిష్ట ఏర్పాటు చేసిన అధికారులు**

హైదరాబాద్, ఫిబ్రవరి6(జర్నలిస్ట్ వార్త): ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క, సారలమ్మ మినీ జాతరకు సమయం ఆసన్నమైంది. మహాజాతర ముగిసిన ఏడాదికి అదే మాదిరిగా మినీ మేడారం జాతర జరుగుతున్న సంగతి తెలిసిందే. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం ఈ నెల 12 నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు 4 రోజుల పాటు మినీ మేడార జాతర జరగనుంది. బుధవారం మినీ మేడారం జాతరకు అంకురార్పణ జరిగింది. అంటే జాతర ప్రారంభానికి సరిగ్గా వారం రోజుల ముందు గుడి మెలిగె, మండ మెలిగె పండుగను నిర్వహిస్తుంటారు. ఈ నెల 12న జాతర ప్రారంభం కానుండటంతో పూజారులు బుధవారం గుడి మెలిగె పండుగకు శ్రీకారం చుట్టారు. బుధవారం మేడారంలో గల సమక్క ఆలయంలో సిద్ధబోయిన వంశస్థులు, కన్నెపల్లలోని సారలమ్మ ఆలయంలో కాక వంశీయులు గుడి మెలిగె పండుగను నిర్వహించారు. ఈ గుడి మెలిగె పండుగలో భాగంగా పూజారులు గుడిని శుద్ధి చేయడంతో పాటు వారి కుటుంబ సభ్యులతో కలిసి డోలు వాయిద్యాలతో అటవీప్రాంతంలోకి వెళ్లి గుట్టగడ్డిని తీసుకువచ్చారు. గడ్డికి పసుపు, కుంకుమలతో పూజలు చేసిన అనంతరం పూజామందిరాన్ని అలంకరించారు. ఈ మండమెలిగె, గుడి మెలిగె పండుగతో మినీ మేడారం జాతర ప్రారంభమైనట్లేనని పూజారులు వెల్లడించారు. ఇప్పటి నుంచి మినీ జాతర ముగిసే వరకు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. పూజలతో పాటు రాత్రివేళల్లో డోలీలతో కొలుపును నిర్వహిస్తారు. అదే విధంగా కొండాయిలో గోవిందరాజులు, నాగులమ్మ జాతరను పురస్కరించుకుని మండమెలిగె పండుగను నిర్వహించారు. అలాగే పూనుగొండ్లలోని పగిడిద్దరాజు ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడారంలోని మినీ మేడారం జాతరకు రూ.32 కోట్లతో ఏర్పాట్లు చేస్తోంది. నాలుగు రోజులపాటు జరిగే ఈ జాతరకు దాదాపు 20 లక్షల మందికి పైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.

## అక్రమ వలసదారుల తరలింపు కొత్తేమీ కాదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి6(జర్నలిస్ట్ వార్త):
అమెరికా ప్రభుత్వం భారత్ కు అక్రమ వలసదారులను ప్రత్యేక విమానంలో తిప్పి పంపిన నేపథ్యంలో, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జై శంకర్ నేడు రాజ్యసభలో ప్రకటన చేశారు. అక్రమ వలసదారుల తరలింపు అనేది కొత్తేమీ కాదని అన్నారు. చాలా ఏళ్ల నుంచి దేశ బహిష్కరణలు జరుగుతున్నాయని, 2009 నుంచి ఇలాంటి బహిష్కరణలు చూస్తూనే ఉన్నామని తెలిపారు. ఇలాంటి బహిష్కరణల సమయంలో కొందరు ప్రాణాలు కోల్పోతుంటారని వివరించారు. అక్రమ వలసలను అరికట్టేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తూనే ఉందని జై శంకర్ స్పష్టం చేశారు. ఒక్క భారత్ అనే కాకుండా... అన్ని దేశాల అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తోందని వెల్లడించారు. తమ దేశస్థులు చట్టవిరుద్ధంగా విదేశాల్లో ఉంటే వారిని స్వదేశాలకు రప్పించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.

## మొదటి భర్తతో విడాకులు తీసుకోకున్నా.. రెండో భర్త నుంచి భరణానికి భార్య అర్హురాలే: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి6(జర్నలిస్ట్ వార్త):
మొదటి భర్తతో చట్టబద్ధంగా విడాకులు తీసుకోకున్నా రెండో భర్త నుంచి భరణం కోరే హక్కు భార్యకు ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మొదటి భర్త నుంచి విడాకులు తీసుకోనందున రెండో భర్త నుంచి భరణం కోరే హక్కు ఆమెకు ఉండదంటూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును పిటిషనర్ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. విచారించిన సర్వోన్నత న్యాయస్థానం ఆమెకు అనుకూలంగా తీర్పు చెప్పింది. మొదటి భర్త నుంచి విడాకులు తీసుకోకుండా వేరుగా ఉంటూ, రెండో వివాహం చేసుకున్న భర్త నుంచి సెక్షన్ 125 క్రిమినల్ ప్రొసీజర్ ప్రకారం పరిహారాన్ని పొందవచ్చని సుప్రీంకోర్టు పేర్కొంది. భరణం అనేది భార్య పొందే ప్రయోజనం కాదని, భర్త నైతికపరమైన, చట్టపరమైన విధి అని స్పష్టం చేసింది.

## కేంద్ర కేబిన్ ముందుకు కొత్త ఆదాయచట్టం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి6(జర్నలిస్ట్ వార్త): ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో త్వరలో కొత్త చట్టం రాబోతోంది. దీనికి సంబంధించిన బిల్లును వచ్చే వారం పార్లమెంట్‌లో కేంద్రం ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. పాత చట్టంతో పోలిస్తే ఇందులోని నిబంధనలు అందరికీ అర్థమయ్యేలా ఉండబోతున్నాయని ప్రభుత్వవర్గాలు చెబుతున్నాయి. ఈ బిల్లుపై శుక్రవారం కేబినెట్‌లో చర్చించి ఆమోద ముద్ర వేయనున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆరు దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం, 1961 స్థానంలో కొత్త బిల్లు తీసుకు రానున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల బ్జడెట్‌లో వెల్లడించిన సంగతి తెలిసిందే. కొత్త బిల్లులో ఆదాయపు పన్ను రేట్లు, శ్లాబులు, బ్జడెట్‌లో ప్రతిపాదించిన టీడీఎస్ నిబంధనలు సైతం పొందుపరచనున్నారు. ఈ బిల్లులో సుదీర్ఘ వాక్యాలు ఎక్కడా ఉండబోవని ఆర్థిక శాఖ కార్యదర్శి తుహిన్‌కాంత పాండే తెలిపారు. కొత్తగా ఎలాంటి పన్నులు గానీ, అదనపు భారాలు గానీ ఉండబోవన్నారు. కేవలం న్యాయ కోవిదులకే కాకుండా సామాన్యులు సైతం సులువుగా అర్థం చేసుకునే విధంగా ఉండాలన్న సంకల్పంతో ఈ బిల్లును రూపొందిచినట్లు తెలిపారు.

## తీన్మార్ మల్లన్నకు టిపిసిసి షోకాజ్ నోటీసులు

హైదరాబాద్, ఫిబ్రవరి6(జర్నలిస్ట్ వార్త): కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు టిపిసిసి క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వరంగల్ సభలో చేసిన వ్యాఖ్యలు, కులగణన నివేదికపై చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని కోరుతూ క్రమశిక్షణ కమిటీ తీన్మార్ మల్లన్నకు ఈ నోటీసులు ఇచ్చింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కులగణన నివేదిక ప్రతులను మల్లన్న దగ్ధం చేశారు. సర్వేలో 40 లక్షల మంది బిసిలను తగ్గించారని మల్లన్న ఆరోపించారు. కులగణన నివేదికను వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. వరంగల్‌లో జరిగిన బిసి సభలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీవ్ర పదజాలంతో రెడ్డి కులాన్ని దూషించడంపై పిసిసికి ఫిర్యాదులు అందాయి.రెడ్డి కులాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన అతనిపై చర్యలు తీసుకోవాలని పలువురు పార్టీ శ్రేణులు కోరారు. టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి వెంటనే మల్లన్నను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలని రెడ్డి కులస్థులు డిమాండ్ చేశారు. రెడ్డి కులానికి బహిరంగ క్షమాపణ చెప్పి మల్లన్న తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ఆ సంఘం ప్రతినిధులు హెచ్చరించారు. వీటిపై వివరణ కోరుతూ టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జి.చిన్నారెడ్డి మలన్నకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

# దేశంలో కాంగ్రెస్ కులచిచ్చు

(మొదటి పేజీ తరువాయి) 'ఎన్నికలప్పుడు తప్పుడు వాగ్దానాలు చేసి నమ్మిస్తారు, ప్రజలను మోసగించే రాజకీయాలతో నెట్టుకొస్తారు' అన్నారు. వనరులను సంపూర్ణంగా వినియోగించుకునే దానిపైనే బిజెపి ప్రభుత్వం దృష్టి సారిస్తుందన్నారు. పథకాలన్ని నూటికి నూరు శాతం అమలు కావాలని,ఎవరూ వంచనకు గురికాకూడదనేదే తమ విధానం అని మోడీ స్పష్టం చేశారు. 'గత దశాబ్దంలో మేము 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్'ను అమలుచేసే ప్రయత్నం చేశాము. దాని ప్రభావాన్ని చూస్తున్నాము' అని మోడీ తెలిపారు. కాంగ్రెస్ కులతత్వాన్ని వ్యాపించే ప్రయత్నం చేసిందన్నా రు. 'కులం విషయాన్ని వ్యాపింపజేశారు. మూడు దశబ్దాలుగా అన్ని పార్టీల ఓబిసి నాయకులు ఓబిసి కమిషన్ ఏర్పాటుకు డిమాండ్ చేశారు. కానీ అది తిరస్కరణకు గురయింది. నాడు వారి రాజకీయాలకు అది సరిపడి ఉండకపోవచ్చు. కానీ మేము ఓబిసి కమిషన్‌కు రాజకీయ హోదా కల్పించాము. తొలిసారిగా మేము ఆర్థికంగా వెనుకబడిన వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించాము. దీనిని ఎ స్సీ, ఎస్టీ, ఓబిసికి చెందిన సమూహాలు స్వాగతించాయి. దీనివల్ల ఎవరికీ ఎలాంటి సమస్య లేదు' అని మోడీ స్పష్టం చేశారు.

# పొంగులేటిని సన్మానించిన కాంగ్రెస్ నేత నారపోగు వెంకట్




తల్లాడ/పిబ్రవరి6(జర్నలిస్ట్ వార్త): ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ నిర్ణయాన్ని ఆమోదించన సందర్భంగా గురువారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నేత నారపోగు వెంకట్ ఆధ్వర్యంలో దళిత నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హైదరాబాదులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో వెంకట్ తో పాటు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి తదితర నాయకులు కార్యకర్తలు మంత్రిని శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం వెంకట్ మాట్లాడుతూ అన్ని వర్గాలకు సంపూర్ణ ఫలాలు అందాలంటే వర్గీకరణ ద్వారానే సాధ్యమవుతుందని గుర్తించి ఆమోదించిన ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహచర మంత్రులందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న బేసరుతుగా క్షమాపణ చెప్పాలి

### -కర్నాటి లక్ష్మారెడ్డి




తల్లాడ/పిబ్రవరి6(జర్నలిస్ట్ వార్త):తీన్మార్ మల్లన్న బేసరుతుగా క్షమాపణ చెప్పాలి రెడ్డి సంఘం మండల అధ్యక్షులు కర్నాటి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం తల్లాడ మండలంలో మండల అధ్యక్షులు కర్నాటి లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ రెడ్డి వర్గానికి బేసరుతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అక్రమ సంపాదనలతో ధనాన్ని అర్జించి అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని, భవిష్యత్తులో ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే నీకు రాజకీయ సమాధి కట్టడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టుకున్న కల్లూరు ఎస్సై హరిత



కల్లూరు/ఫిబ్రవరి6(జర్నలిస్ట్ వార్త): సత్తుపల్లి వైపు నుండి ఖమ్మం వైపు వెళుతున్న అశోక్ లేల్యాండ్ వాహనం లో అక్రమంగా తరిలిస్తున్న ఆవులను ఎస్సై హరిత చాకా చక్యంగా పట్టుకున్నారు. గురువారం నమ్మదగిన సమాచారం మేరకు ఏపీ 39 వ 7599 నంబర్ గల అశోక్ లేలాండ్ వాహనం లో ఎస్సై తన సిబ్బంది కలిసి వాహనాన్ని తనిఖీ చెయ్యగా నమ్మి మణికంఠ స్వామి,అందే నాగేశ్వరరావు అనే వారు రాజమండ్రి నుండి 19 పశువులు (ఆవులు,ఎద్దులు) హైదరాబాద్ కి తరలిస్తున్నారని తెలిసి వెంటనే కేసు రిజిస్టర్ చేసి వాహనం సిజ్ చేసి పశువులని పాల్వంచ గోశాల కి తరలించిన్నట్లు ఎస్సై డి హరిత తెలిపారు.


# విద్యార్థులు చదువులో అత్యుత్తమ ప్రతిభను చాటాలి

### - హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య



హనుమకొండ/ఫిబ్రవరి 6(జర్నలిస్ట్ వార్త): విద్యార్థినులు చదువుల్లో అత్యుత్తమ ప్రతిభను చాటాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య కోరారు.గురువారం హనుమకొండ రెడ్డికాలనీలోని తెలంగాణ ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మెనూ పట్టికను పరిశీలించారు. వంట సామగ్రి భద్రపరిచిన స్టోర్ రూమ్ లను తనిఖీ చేశారు. భోజనశాలను పరిశీలించి వివరాలను బీసీ వెల్ఫేర్ డిడి రామ్ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పుష్పరాణి ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థినుల విద్యా ప్రగతి, వసతి గృహంలో కల్పిస్తున్న సదుపాయాలు గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వివిధ కళాశాలలకు ఆర్టీసీ బస్సులలో వెళు _న్నామని, కళాశాల వసతి గృహం వద్ద ఆర్టీసీ బస్సులు ఆగే విధంగా చూడాలని కలెక్టర్ ను విద్యార్థినులు కోరారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సులు ఆగేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కళాశాల విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థునులకు మెనూ ప్రకారం అన్ని సదుపాయాలను కల్పించాలన్నారు. వసతి గృహానికి దోమలు రాకుండా మెష్ ను ఏర్పాటు చేయించాలన్నారు. కలెక్టర్ వెంట అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్, ఇతరత్రా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్ కాంపౌండ్ బాక్స్ పంపిణీ



తల్లాడ/ పిబ్రవరి6(జర్నలిస్ట్ వార్త):
తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామలో,జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో సామినేని రామ్ అప్పారావు కుమారుడు సామనేని కోదండరాం పుట్టినరోజు సందర్భంగా గురువారం పదో తరగతి 9వ తరగతి విద్యార్థి విద్యార్థులకు కంపాక్స్ బాక్స్ ,ప్యాడు లు పంపిణి చేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ విద్యార్థులు చదివే లక్ష్యంగా ముందుకు వెళ్తూ ఉన్నత లక్ష్యంయానికి చేరుకోవాలన్నారు. తన కుమారుడు పుట్టినరోజు సందర్భంగా తనవంతు సహాయం అందించాలని సహృదయంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు సేవ చేసే భావం అలవర్చుకుంటే మంచిదన్నారు.ఈ కార్యక్రమంలో జక్కంపూడి కిషోర్, స్కూల్ హెచ్ఎం జోసెఫ్, స్కూల్ టీచర్స్ , సామినేని రామ అప్పారావు రాందాస్, జక్కంపూడి రమేష్ ,రాయల లచ్చయ్య , డాక్టర్ రామకృష్ణ ,నాగులు మేర ,రాంబాబు, గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

# మామిడిలో పూత లో జాగ్రత్తలు తప్పనిసరి

### -ఉద్యనా శాఖ అధికారి జి నగేష్ తెలిపిన మామిడి పూత మేనేజ్ మెంట్ పద్ధతులు.




కల్లూరు/ఫిబ్రవరి6(జర్నలిస్ట్ వార్త):
మామిడిలో పూత లో జాగ్రత్తలు.తప్పనిసరని ఉద్యనా శాఖ అధికారి జి నగేష్ అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ మామిడి పూత మేనేజ్ మెంట్ పద్ధతులు రైతులు తప్పనిసరిగా పాటించాలన్నారు. మేలైన యాజమాన్యం పద్ధతులతో పాటు మార్కెట్లో డిమాండ్ ఉన్న రకాల సాగు, కొమ్మ కత్తిరింపులు బిందు సేద్యం పెట్టిగేషన్ సేంద్రియ పద్ధతులు ఫ్రూట్ బ్లాగింగ్ కార్బైడ్ రహితంగా పండ్లను మాగించుట ఉత్పత్తులకు విలువల జోడింపు మొదలైనవి పాటించుటవలన రైతులకు ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం వస్తుందన్నారు. మామిడిలో జూన్ నుండి అక్టోబర్ నెల వరకు రైతులు పాటించినా సమగ్ర సాగు పద్ధతులను అనుగుణంగా అక్టోబర్ నవంబర్ మాసాలలో ముదిరిన రెమ్మలపై రెమ్మల్లో భూమొగ్గలు ఏర్పడటం జరుగుతుంది ఆయారకం వాతావరణ పరిస్థితులను అనుగుణంగా డిసెంబర్ రెండవ పక్షం నుండి జనవరి మొదటి వారం వరకు పూ మొగ్గలు ఆలస్యంగా కనిపిస్తాయి మొగ్గలు ఉద్దేశపరిచి తొందరగా పోతే తెప్పించడానికి డిసెంబర్ 15 20 ల మధ్య నీటి వసతి ఉన్న తోటల్లో పాదుల్లో తేలికపాటి తడి ఇవ్వడం లేదా లెటర్ నీటికి పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు మరియు యూరియా ఐదు గ్రాములు చొప్పున కలిపి చెట్లపై పిచికారి చేయడం వల్ల భూమగ్గల దాదాపుగా ఒకేసారి చిగురించి పూత త్వరగా వచ్చేలా చేయవచ్చు ఒక కొమ్మలో సుమారు రెండు మూడు వేల పుష్పాలు ఉంటాయి పోతా లో 99 శాతం రాలిపోతుంది ఒక పూరేమ్మకు ఐదు నుండి ఆరు పిందెలు కడతాయి ఈ ఐదు నుండి ఆరు బిందెల చివరకు ఒకటి లేదా రెండు పిందెలు మాత్రమే ఎదిగి కాయలుగా మారుతాయి మామిడిలో పోతరాజుటం సహజం మగ పుష్పాలు ఫలదీకరణ చందిని పుష్పాలు రాలిపోతాయి అధిక ఉష్ణోగ్రత బూడిద తెగులు తేనెమంచి పురుగు నీటి ఎద్దడి అధిక తేమ హార్మోన్ లోపం వల్ల పూత పిందెలు రాలుతాయి తెల్ల పూత సమయంలో పురుగుమందులు చేయరాద దీనివల్ల ఈగలు తేనెటీగలు ఎక్కువగా తోటలో తిరిగి ఫలదీకరణ పెంచి పెద్ద కట్టడం పెంచుతాయి. పూత సమయంలో ఒకటే లేదా రెండు తేనెటీగలు పెట్టాలని తోటలో పెంచడం ద్వారా కింద కట్టే శాతాన్ని మెరుగుపరచవచ్చున్నారు. తోటల్లో అక్కడక్కడ బెల్లం ద్రావణంతో తడిపిన గోనెసంచులను వేలాడదీయడం ద్వారా ఈగలను ఆకర్షించి కింద కట్టే శాతాన్ని పెంచవచ్చు పోతకముందు పోగొచ్చాలు సాగే సమయంలో పోతవిచ్చుకున్న సమయంలో బోరాక్స్ రెండు గ్రాములు లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి ద్వారా కింద కట్టడంను పెంచవచ్చు.

తెల్ల పూత ముగిసే దశలో ఒకేసారి తేలికపాటి తడి ఇవ్వడం ద్వారా పెందుకట్టడం పెంచవచ్చున్నారు.

చిపోత దశలో అంటే పూత కాడలు బయటకు వచ్చే పూలు వికసించకుండా మొగ్గ దశలో ఉన్నప్పుడు లీటర్ నీటికి జీరో పాయింట్ 3 మిల్లీలేటర్ ఇమిడా క్లోపిడ్ కలిపి పిచికారి చేయడం ద్వారా తేనెమంచు పురుగులు నివారించుకోవచ్చని వివరించారు.

చల్లని రాత్రులు వెచ్చని పగటి వాతావరణం లో పూకాడలపై పోలా మీద తెల్లని పొడి లాంటి బూడిద తెగులు బూజు ఏర్పడుతుంది దీని నివారణకు పూమొగ్గలు కనిపించిన దశలో లీటర్ నీటికి 3 గ్రాముల నీటిలో కరిగే గంధకం కలిపి పిచికారి చేయాలని తెలిపారు. -పూతమాడు తెగులు నివారణకు మొగ్గ బయటకు వచ్చే దశలో 3 గ్రాములు కాపర్ ఆక్సి క్లోరైడ్ పూత మీద ఒక గ్రామం కార్బన్ డజిమ్ లేదా 1గ్రామం థయోపినైట్ మిథైల్ లను లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు.

# వైద్య కళాశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## - వసతులపై విద్యార్థులను ఆరా







వరంగల్/ఫిబ్రవరి 6(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలలను గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణంతో పాటు కళాశాల లెక్చర్ హాల్ హాస్టల్లో పర్యటించి, వైద్య విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది సంబంధ అంశాలు తన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. శానిటేషన్ పై నర్సంపేట మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. హాస్పిటల్ లో ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసి, పేషెంట్ సేవలు అందించేందుకు చర్యకు చేపడతామని పేర్కొన్నారు. అధికారులు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించి, నిర్వహిస్తున్న రిజిస్టర్ ను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిని వైద్య కళాశాల నిత్రణలోకి తెస్తూ, తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టివివిపి)ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని అన్నారు. సంబంధించిన విషయాలతో పాటు వైద్య కళాశాల పూర్తి స్థాయిలో చేయాల్సిన ఏర్పాట్లపై త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.మోహన్ దాస్ ప్రో.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు షాపుల తాటతీస్తామన్న ముఖ్యమంత్రి

# బాధ్యతలు చేపట్టగానే మర్చిపోయారా?

- మద్యం మత్తులో ప్రజలు ప్రాణాలు ప్రజలు
- మద్యం మత్తులో నేరస్తులుగా మారిపోతున్నారు
- బాధిత కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి
- గ్రామాల్లో బెల్ట్ షాపులు పెరిగిపోతున్నాయి
- ఎక్సైజ్ అధికారులేమో పట్టించుకోవడం లేదు
- ప్రభుత్వం బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోనుందా?



వరంగల్/ఫిబ్రవరి 6(జర్నలిస్ట్ వార్త):

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణలో మొత్తంగా 2 వేల 620 మద్యం దుకాణాలు ఉన్నాయి. లిక్కర్ ఫీలింగ్ లో తెలంగాణ రాష్ట్రం రికార్డు స్థాయిలో ఉంటుంది. అయినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా లక్షల స్థాయిలో బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. మద్యం మత్తులో ప్రజలు కోల్పోతున్నారు అనడానికి ఆశ్చర్యం లేదు. బెల్ట్ షాపులో నిర్వహణ వల్ల సమయం సందర్భం లేకుండా అందుబాటులోకి మందు సౌకర్యాన్ని తీసుకువచ్చారు. ఈ క్రమంలో ఎవరి ఇష్టానికి వారు మద్యం కొనుగోలు చేసే సేవిస్తూ మత్తులో తేలియాడుతున్నారు. మద్యం మత్తులో మద్యం ప్రియులే కాకుండా, వారి వారి కుటుంబాలు మూల్యాన్ని చెల్లిస్తున్నాయి. అందుకు ఆధారం పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న ఎఫ్ఐఆర్ నిదర్శనమౌతుంది. కొంతమంది కుటుంబ కలహాలు, ఇతర ఇతర వ్యవహారాల్లో పగలు, ప్రతీకారాలు అంటూ మద్యం మత్తులో ఇతరులపై అత్యాయత్నానికి పాల్పడి ప్రాణాలు తీసి నేరస్తులుగా మారిపోతున్నారు. మరి కొంతమంది మహిళలపై అత్యాచార యత్నాలకు పాల్పడుతున్నారు. మరి కొంతమంది తమ కుటుంబ ఆర్థిక సమస్యలను అధిగమించే క్రమంలో అడ్డదారుల్లో పయనిస్తున్నారు. సులువుగా సంపాదించే మార్గాలను వెతుకుతూ నేరాలకు పాల్పడి జైలుకు వెళుతున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్లపై వారికి వారే ప్రమాదాలకు గురవడం కాకుండా, క్రమశిక్షణతో నడుపుతున్న ఇతరుల వాహనాలను ఢీ కొట్టి, వారి మృతికి వారే కారణం అవుతూ, ఇతర ప్రయాణికులు మృతి చెందడానికి కారణమవుతున్నారు. మద్యం కారణంగా నిరుపేద కుటుంబాల్లో విషాదం చోటు చేసుకుంటుంది. ఇలాంటి పరిస్థితులు కళ్ళముందే కదలాడుతుంటే సంబంధిత యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. బెల్టు షాపుల నిర్వహణ నిర్మూలించాలంటూ వేలాది వినతి పత్రాలు ఎక్సైజ్ అధికారులకు అందినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. ప్రభుత్వ అనుమతితో విధులు నిర్వర్తించే అధికారులకు స్వయంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం లేకపోయింది. బెల్ట్ షాపుల నిర్వహణ కారణంగా లిక్కర్ విక్రయ శాతం అధికంగా పెరిగి ఆర్థికమాన్యాన్ని పెంపొందిస్తుంది. అందువల్ల ప్రభుత్వం లిక్కర్ నిర్మూలించే విధంగా ఆదేశాలు జారీ చేసే ప్రసక్తి కనిపించడం లేదు.

## ప్రభుత్వ ఆదేశాలు లేకుండా చేయడానికి ఏమీ లేదు

గత కొద్ది సంవత్సరాల క్రితం సారాయి కారణంగా గ్రామీణ ప్రాంతాలు అతలాకుతలం అయ్యాయి. అలాంటి నాటు సారాయి వ్యవహారాన్ని మహిళలు గతంలో అంతు చూసి వదిలేశారు. ఆ తర్వాత అంతస్థాయిలో మరోసారి సారాయి రూపాంతరం చెందలేదు. అలాంటి సారాయిపై గత ప్రభుత్వము అధికారంలోకి రాగానే నియంత్రణ చర్యలు చేపట్టగా ప్రజారక్షణ కోసం ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుందని ప్రజలు భావించారు. తీరా చూస్తే సారాయి నిషేధించి బెల్టు ద్వారా లిక్కర్ సెల్లింగ్ పెంపొందించారు. అప్పటినుంచి నాటు సారాయికి మించిన తారాస్థాయిలో లిక్కర్ విక్రయాలు కొనసాగుతున్నాయి. ఇప్పుడు మరోసారి నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయి, బెల్ట్ షాపుల నిర్వహణను నిర్మూలించండి. ప్రస్తుతం ప్రభుత్వం అనుమతితో ఏర్పాటైన వైన్స్ షాపులు, బార్ షాపులు మద్యం ప్రియులకు సరిపోతాయి. కాస్త చర్యలు చేపట్టండి అంటూ స్థానికులు, ప్రజా ప్రతినిధులు, బెల్ట్ షాపుల నిర్వహణ వల్ల ఇబ్బందులు పడుతున్న ఇరుగుపొరుగువారు ఫిర్యాదులు చేసిన సందర్భాలు ఉన్నాయి. అందుకు సంబంధిత ఎక్సైజ్ అధికారుల సమాధానం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయకుండా ఇలాంటి చర్యలు తీసుకునే ప్రసక్తి ఉండదని నిర్మోహమాటంగా చెప్పేస్తున్నారు. దీంతో ఎవరికి ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేదని నిరాశకు గురైన ప్రజలు జరుగుతున్న దారుణాలను అనుభవిస్తూ ప్రభుత్వ వ్యవహారాలను గమనిస్తున్నారు.

## తెలంగాణ ప్రభుత్వం బెల్ట్ షాపుల నిర్వహణపై చర్యలు తీసుకోనుందా?

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకమునుపు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్రను చేపట్టారు. పాదయాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయనకు భారీ స్థాయిలో మద్దతు ప్రకటించారు. అదే క్రమంలో గ్రామీణ ప్రాంతాలవారీగా ప్రజలు అనేక సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అందులో ప్రధానంగా బెల్టు షాపుల నిర్వహణ గ్రామీణ ప్రాంతాల్లో మహమ్మారిగా మారి పీడిస్తుందని ఆయనకు చెప్పారు. పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా అక్కడక్కడ చేపట్టిన సమావేశాల్లో ప్రజల ముందు ప్రసంగిస్తూ బెల్టు షాపుల నిర్వహణను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బందరు రోజుల్లో నిర్మూలిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో బెల్టు నిర్వహణ కారణంగా ప్రజల్ని తాగుబోతులను చేస్తున్నాడని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై విమర్శల వర్షం కురిపించారు. ఎంతోమంది మహిళా తల్లులు, అక్కలు చెల్లెళ్లు చిన్న వయసులోనే తమ భర్తలను కోల్పోతూ కుటుంబ భారాన్ని మోస్తున్నారని తమ ఆవేదన వ్యక్తపరిచారు. అప్పుడు ముఖ్యమంత్రిని భాదించిన ఆ సమస్య ఇంకా సమస్యాత్మకంగానే మిగిలిపోయింది. ప్రజాక్షేత్రంలో సమావేశాల ద్వారా బెల్ట్ షాపుల తాటతీస్తానని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి ప్రస్తుతం అధికారంలోకి వచ్చి, బాధ్యతలు చేపట్టగానే ప్రజలకు ఇచ్చిన మాట మర్చిపోయారా? అన్న విషయం వరంగల్ జిల్లాలో చర్చగా మారింది.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన జింకురాం తండా బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు



రాయపర్తి/ఫిబ్రవరి6(జర్నలిస్ట్ వార్త):మండలంలోని జింకురాం తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గుగులోత్ యాకుబ్ బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆకర్షితుడై గురువారం మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తొర్రూరు బ్లాక్ అద్యక్షులు జాటోత్ హమ్యా నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా ఆయనకు వారు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ శ్రీనివాస్, స్టేట్ ఎస్సీ సెల్ కో కన్వీనర్ కందికట్ల రాజయ్య,ఐరెడ్డి ఎల్లారెడ్డి,మాలోతు సీతారాం,దేదావత్ రామ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య సర్వన్, పిఏసిఎస్ డైరెక్టర్ మాలోతు దేవేందర్,బూత్ కన్వీనర్ భూక్య వెంకన్న,మాలోత్ రవి,గుగులోత్ శ్రీనివాస్,గుగులోత్ యాకూబ్,గుగూలోత్ నిమ్యా పోతన,గుగులోత్ సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను ఆర్థిక సహాయం అందించిన రవీందర్ రెడ్డి



రాయపర్తి/ ఫిబ్రవరి 6(జర్నలిస్ట్ వార్త): మండలంలోని మైలారం గ్రామానికి ఎనగంధుల యాకనారాయణ, కోల యాకమ్మ ఇటీవల అనారోగ్యాలతో మరణించగా మృతుల కుటుంబాలను గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పరామర్శించి బాధిత కుటుంబాలకు గురువారం ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం గ్రామానికి చెందిన గాడిపెల్లి రాములు,సతీమణి గాడిపెల్లి సునీత అనారోగ్యంతో బాధపడుతూ, చికిత్స అనంతరం,ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య, మండల నాయకులు ఉల్లేంగల నర్సయ్య,మాజీ సర్పంచ్ లెతాకుల సుమతియాదవ రెడ్డి, బండ యాదగిరి, ఉల్లెంగుల యాదగిరి, లేతకుల రత్నాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర శ్రీధర్, ఉపాధ్యక్షులు లక్ పతి,ఎస్టీ సెల్ గ్రామ అధ్యక్షులు వెంకన్న, పరుపాటి యాకుబ్ రెడ్డి, కోలా అనిల్, బోనాసి సతీష్, చిర్ర యాకయ్య, గాడిపెల్లి వెంకటయ్య, సంధి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్ అధికారుల పర్యవేక్షణ లోపం

## జోరుగా అడ్డగోలుగా మందుల వ్యాపారం

**- చారాన రోగానికి భారాన మందులు - అర్హతలు లేకున్నా మెడికల్ షాపుల నిర్వహణ**





**వరంగల్/ఫిబ్రవరి 6(జర్నలిస్ట్ వార్త):**

వరంగల్ జిల్లాలో మెడికల్ షాపులు అనేకంగా వెలువడ్డాయి. ఎన్ని షాపులకు అనుమతులున్నాయో, ఎంతమంది అర్హత కలిగిన వారు మందులు అమ్ముతున్నారో డ్రగ్ అధికారులకే తెలియాలి. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపించడంతో మెడికల్ షాపుల ఇష్టారాజ్యం పెరిగిపోయింది. చారాన రోగానికి బారాన మందులు అన్నచందంగా మందుల వ్యాపారం జోరుగా సాగుతుంది. బినామీ పేర్లతో ఫార్మాసిస్టులు లేకుండానే మందుల విక్రయిస్తుంటారు. రోగి మెడికల్ షాపులకు వెళ్లి జబ్బు పేరు చెబితే చాలు మందులు ఇస్తున్నారు. కనీసం డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఏ మందులు ఇస్తున్నారో? ఎన్ని రోజులు వాడాలో మెడికల్ షాపుల నిర్వహకులే చెబుతారు. ఇచ్చిన మందులకు కనీసం మెడికల్ షాప్ యొక్క రిసిప్ట్ ఇచ్చే పరిస్థితి ఉండదు, మాస్క్ ధరించరు, ప్రిస్క్రిప్షన్ తో పని లేకుండా వ్యవహరిస్తుంటారు. ఇలాంటి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారిస్తారం. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇదే అదునుగా తీసుకున్న మెడికల్ నిర్వాహకులు బాధితుల వద్ద వేల రూపాయలు గుంజుతూ సొమ్ము చేసుకుంటున్నారని జిల్లాలో చర్చ సాగుతోంది. అధికారుల సహకారంతో జిల్లాలో మెడికల్ షాపుల నిర్వాహకులు అడ్డగోలు వ్యాపారానికి తెరలేపారు. జిల్లా అసోసియేషన్ ఆద్వర్యంలో లైసెన్స్, సభ్యత్వం ఇచ్చేటప్పుడు సర్టిఫికెట్ ఎవరి పేరుతో ఉంది? లైసెన్స్ సభ్యత్వం కోసం ఎవరు వచ్చారు. ఇలాంటి విషయాలపై ఆరా తీయకుండా సులువుగా ఇస్తున్నారనే అనుమానాలు ప్రచారం అవుతున్నాయి.జిల్లాలో డ్రగ్ అధికారులు ఇటీవల కాలంలో ఏ ప్రాంతంలోని మెడికల్ షాపులలో తనిఖీలు చేశారో? ఎవరిపై చర్యలు తీసుకున్నారో తెలియాల్సి ఉంది.

# జర్నలిస్టును బెదిరించిన అధికారిపై చర్యలు తీసుకోవాలి

## - టీఎస్ జె యు (ఎన్.యూ.జే.ఐ) డిమాండ్




భూపాలపల్లి/ఫిబ్రవరి 6(జర్నలిస్ట్ వార్త): జర్నలిస్టును బెదిరింపులకు గురి చేస్తున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్ యూ జే ఐ) వారు డిమాండ్ చేశారు. గురువారం జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్ ఆద్వర్యంలో సమావేశమైనారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి జల్ది రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పత్రిక, మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించేలా జర్నలిస్టును బెదిరింపుల గురిచేస్తున్న అధికారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. భూపాలపల్లి మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో కులం, నివాసం, ఆదాయం సర్టిఫికెట్ల జారీ విషయంలో ఆలస్యం కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఓ జర్నలిస్ట్ కథనం ప్రచురించగా ఆ సమస్యను పరిష్కరించాల్సిన అధికారి కథనం రాసిన జర్నలిస్టును కార్యాలయానికి పిలిచి బెదిరింపులకు గురి చేయడాన్ని టీఎస్ జేయూ(ఎన్ యూ జే ఐ)యూనియన్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా జర్నలిస్టులు పనిచేస్తూ, బాధ్యతలో భాగంగా కథనాలు ప్రచురిస్తే అధికారులే జర్నలిస్ట్ హక్కులు అణచివేసేలా బేధింపులకు గురిచేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. జిల్లాలో ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా, జర్నలిస్టుల గౌరవం, హక్కులు కాపాడేలా సదరు అధికారిపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో జర్నలిస్టులంతా ఏకమై పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

# కులగణన సర్వే తప్పుల తడక

## - ప్రభుత్వం వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టాలి - వర్ధన్నపేట బీసీ ఐక్యవేదిక సభ్యులు



వర్ధన్నపేట/ఫిబ్రవరి 6(జర్నలిస్ట్ వార్త): స్వతంత్ర భారతదేశంలో కుల జన గణన కోసం పోరాటం చేయాల్సి రావడం శోచనీయమని గురువారం వర్ధన్నపేట బీసీ ఐక్యవేదిక సభ్యులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన కుల గణన సర్వే మొత్తం తప్పుల తడకగా ఉందని అభిప్రాయపడ్డారు. బీసీ జనాభా తక్కువ చూపించి, ఓసీ జనాభా ఎక్కువగా చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. 60 శాతం ఉన్న బీసీలను, 10 శాతం లేని అగ్రవర్ణాల చెప్పు చేతుల్లో ఉండాలని చెప్పకనే చెప్పినట్లుగా ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. ఈ సర్వే రిపోర్ట్ కేవలం అగ్రవర్ణాల రిజర్వేషన్లను కాపాడుకోవడం కోసమేనని, ఓసీల జనాభా పెంచి ఈ కుల గణన రిపోర్ట్ విడుదల చేశారని విమర్శించారు. దీనికి ముఖ్య కారకులుగా పాల్గొన్న జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ కమిటీలో ఉండడమే దీనికి నిదర్శనం అన్నారు. ఈ కులగణనలో అగ్రవర్ణాలు ఆడిన నాటకాన్ని పసి గట్టిన బీసీ నాయకులకు షోకాస్ నోటీసులు పార్టీల నుండి హుకుం జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. బీసీ సంఘం తరపున కొట్లాడే ఏకైక వ్యక్తి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాత్రమే అన్నారు. ఆయన గల్లీ రిపోర్టర్ గా ఉన్నప్పుడే ఢిల్లీ పార్టీలతో కబడ్డీ ఆడుకున్నారు, దేశ, రాష్ట్ర రాజధానులలో నిర్దేశకర్తలం అనుకునే వారికి చూరుకులు పెట్టిన నాయకులు మల్లన్న అన్నారు. ఇదంతా ఆయన ఒక టీంగా వ్యవహరించడం వల్లే సాధ్యమైందన్నారు తప్ప ఎవరికో ఉడిగం చేయడానికి లేదా పార్టీలు గీసిన గీత లోపల ఉంటేనే బీసీ రాజ్యాధికారం సాధ్యపడదని రాజకీయ పార్టీలలో కొనసాగే మేధావులు గుర్తించాలన్నారు. బీసీలకు ఇంత దోపిడీ జరుగుతున్నా బీసీ ఎమ్మెల్యేలు, మంత్రులు కనీసం స్పందించకపోగా పైపెచ్చు సర్వే లెక్కలు పారదర్శకంగా జరిగాయని చెప్పడం వారి బానిసత్వాన్ని నిదర్శనమౌతుందని తెలిపారు. బీసీల మేధోశక్తికి, బీసీల సంకల్పానికి, బీసీల వ్యూహ చతురతకు ఏ అగ్రవర్ణ నాయకుడి దగ్గర తలవంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇకపై రాష్ట్ర వ్యాప్తంగా బీసీల ఐక్యత రానున్న రోజుల్లో చూడబోతున్నారని సవాల్ చేస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం కులగణన రిపోర్టుపై దిద్దుబాటు చర్యలు చేపట్టని యెడల రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల సత్తా చూపిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి చావు దెబ్బ చూపిస్తామని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక సభ్యులు పూజారి రాజు, ఆరేల్లి నాగార్జున్, వడ్లకొండ మణిదీప్, ఆవుల ప్రవీణ్, దాసరి రాజు, వాశికర్ల శేఖర్, రామగిరి క్రాంతి, గౌరవ్, కర్ణాటక సంతోష్, ఆడేపు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రహ్మణ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

## - అధ్యక్షులుగా చిలుముల శ్రీనివాస్ చారి ఏకగ్రీవం



భూపాలపల్లి/ఫిబ్రవరి 6(జర్నలిస్ట్ వార్త): చిట్యాల మండల కేంద్రంలో విశ్వ బ్రహ్మణ సంఘం మండల అధ్యక్షులు మొగుళోజు భగవత్ చారి ఆధ్వర్యంలో గురువారం చిట్యాల గ్రామ విశ్వకర్మ అధ్యక్షుని ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికకు ముఖ్య అతిథిగా భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శృంగారపు రంగాచారి హాజరయ్యారు. చిట్యాల గ్రామ విశ్వకర్మ అధ్యక్షులుగా చిలుముల.శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా కల్వచర్ల వీరబ్రహ్మం, ప్రధాన కార్యదర్శిగా శృంగారపు.రామ్ కుమార్, ఉపాధ్యక్షులుగా చిలుముల రమణాచారి, సహాయ కార్యదర్శిగా కల్వచర్ల రాము, కోశాధికారిగా చిలుముల రాజేందర్, సలహాదారులు కల్వచర్ల సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చిలుముల రాజమౌళి, కోశాధికారి కల్వచర్ల కృష్ణమూర్తి, యూత్ విశ్వబ్రాహ్మణ సంఘం మండల ప్రధాన కార్యదర్శి మాటూరి లవన్ బాబు, ఉప్పుల రాజేందర్, కల్వచర్ల యుగేందర్, చిలుముల రాజేష్, వేమూరి పరిపూర్ణాచారి, కల్వచర్ల కిషోర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఆర్ ఎస్ఐ ఆత్మహత్య

## కుటుంబ కలహాలే కారణమని అనుమానం

ములుగు, ఫిబ్రవరి 6(జర్నలిస్ట్ వార్త):



గోవిందరావుపేట మండలం ప్రసాలో నివాసం ఉంటున్న ఏఆర్ ఎస్ఐ సుర్ణపాక లక్ష్మీనర్సు (36) ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎస్ఐ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జిల్లాలో గురువారం కలకలం సృష్టించింది. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని 15వ బెటాలియన్‌కు చెందిన లక్ష్మీనర్సు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బయ్యారం పోలీస్‌స్టేషన్‌లో ఏఆర్ ఎస్ఐగా పని చేస్తున్నారు. కుటుంబంతో ములుగు జిల్లా గోవిందరావుపేట పస్రాలో నివాసం ఉంటున్నారు. ఆయన స్వస్థలం కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు మండలం మాణిక్యారం. ఆయన నివాసంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. చుట్టుపక్కలవారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దాంతో పస్రా ఎస్ఐ కమలాకర్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం కోసం ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ కలహాలతోనే ఆయన ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఇదిలా ఉండగా.. మృతుడి భార్య సునీత గోవిందరావుపేట మండలంలోనే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నది. వీరిద్దరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే, భార్యాభర్తల మధ్య బుధవారం గొడవ జరిగిందని.. దాంతో భార్యను ఇంటి నుంచి ఎస్ఐ గెంటి వేశారని.. దాంతో ఆమె హన్మకొండలోని బంధువుల ఇంటికి పిల్లలతో కలిసి వెళ్లినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# నకిలీ యాప్స్‌తో మోసాలు

## ఖాతాదారులను హెచ్చరించిన ఎల్ఐసి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 6(జర్నలిస్ట్ వార్త):

ఫేక్ యాప్స్‌తో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రభుత్వరంగ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎల్ఐసి తన పాలసీదారులకు సూచించింది. తమ పేరు మీద నకిలీ యాప్స్ సర్క్యులేట్ అవుతున్నట్లు దృష్టికి రావడంతో తాజాగా పబ్లిక్ అడ్వైజరీని జారీ చేసింది. అలాంటి యాప్స్ వలలో పడొద్దని సూచించింది. 'ఎల్ఐసీ ఇండియా పేరు మీద కొన్ని నకిలీ మొబైల్ అప్లికేషన్లు చెలామణి అవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. కాబట్టి పాలసీహోల్డర్లు, కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలి. ఎల్ఐసీ ఇండియా అధికారిక వెబ్‌సైట్, ఎల్ఐసీ డిజిటల్ యాప్, ఎల్ఐసీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఇతరమార్గాల ద్వారా లావాదేవీలు జరపాలి' అని సూచించింది. ఇతర మార్గాల ద్వారా చేసే చెల్లింపులకు ఎల్ఐసీ బాధ్యత వహించబోదని స్పష్టంచేసింది. ఎల్ఐసీ అధికారిక యాప్‌ను గుర్తించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటే.. వెబ్‌సైట్‌లోకి వెళ్లి సంబంధిత లింక్‌పై క్లిక్ చేసి మీకు కావాల్సిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. నకిలీ యాప్స్ అని గమనిస్తే ఫిర్యాదు చేయాలని సూచించింది.

# ఎడ్‌సెట్, పిఇసెట్ షెడ్యూల్ విడుదల

ఫిబ్రవరి 6(జర్నలిస్ట్ వార్త):



రాష్ట్రంలో బి.ఇడి కోర్సులో ప్రవేశాలకు నిర్వహించే టిజిఎడ్‌సెట్, వ్యాయామ విద్యలో ప్రవేశాలకు నిర్వహించే టిజిపిఇసెట్‌ను ఉన్నత విద్యా మండలి విడుదల చేసింది. ఎడ్‌సెట్, పిఇసెట్ నిర్వహణకు గురువారం ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అధ్యక్షతన ఆయా సెట్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. సమావేశం అనంతరం ఆయా సెట్ల షెడ్యూల్‌ను ప్రకటించారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, ఎడ్‌సెట్ కన్వీనర్ వెంకట్రాంరెడ్డి, పిఇసెట్ కన్వీనర్ ఎన్.ఎస్.దిలీప్ పాల్గొన్నారు. రాష్ట్రంలో బి.ఇడి కోర్సులో ప్రవేశాలకు నిర్వహించే టిజి ఎడ్‌సెట్ పరీక్షను కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరుగుతుంది.ఈ పరీక్షకు మార్చి 10వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసి, మార్చి 12 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. జూన్ ఒకటవ తేదీన ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్ష జరుగనున్నది. అలాగే బిపి.ఇడి, డిపి.ఇడి కోర్సులో ప్రవేశాలకు నిర్వహించే టిజి పిఇసెట్‌ను పాలమూరు యూనివర్సిటీ నిర్వహిస్తుంది. ఈ ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్‌ను మార్చి 12న విడుదల చేసి, 15వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. జూన్ 11న పాలమూరు యూనివర్సిటీలో ఫిజికల్ ఎఫిషియెన్సీ అండ్ స్కిల్ టెస్టును నిర్వహించనున్నారు.

# రైతులకు త్వరగా కొత్త పంట రుణాలివ్వాలి

- మొండి బకాయిలను రికవరీ చేయాలి
- నాబార్డ్ సమీక్షలో అవార్డు పొందేందుకు కృషి చేయాలి
- డీసీసీబీ మేనేజర్లతో టేస్కాబ్ ఛైర్మన్ మార్నేని సమీక్ష





**హన్మకొండ బ్యూరో/ఫిబ్రవరి 6(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో గురువారం తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు అధ్యక్షతన డిసిసి బ్యాంక్ మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుణ మాఫీ 2024 కింద లబ్ధి పొందిన రైతులకు తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వవలసిందిగా సూచించారు. అదేవిధంగా అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలీడ్ ఆదార్ లుగా ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వం వారి అనుమతితో సరియైన ఆధార్ కాపీలను సమర్పించి, రైతులకు లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. నిర్దేశించిన టార్గెట్స్ అన్నింటిని గడువు లోగా సాధించాలి, ప్రతీ నెల వారీగా వ్యక్తిగత పెర్ఫార్మన్స్ ఇంప్రూవ్ అవ్వని యెడల తగిన చర్యలు తీసుకోవాలని సీఈఓను ఆదేశించారు. సంఘాల ద్వారా ఇచ్చి ఉన్న రుణాలను లీగల్ గా రికవరీ చేసి సంఘాలను పటిష్టం చేయాలని సూచించారు. ఐఆర్ఏసి నామ్స్ కి లోబడి 31.03.2025 సంవత్సరానికి గాను నిరార్ధక ఋణాలుగా వర్గీకరించబడిన మొండి బకాయిలను 2 శాతంకి మించకుండా రికవరీ చేయాలని మేనేజర్లను ఆదేశించారు. ఎన్పిఏ 2 శాతం లోబడి టర్నోవర్ 2500 కోట్లకు చేరుకునేలా ప్రయత్నం చేయాలని అన్నారు.

అనంతరం జరగబోయే నాబార్డ్ వారి సమీక్షలో వరంగల్ డిసిసి బ్యాంక్ అవార్డు పొందడానికి ప్రతీ ఒక్కరూ ఆర్బీఐ నాబార్డ్ వారి ఆదేశాలను పాటిస్తూ బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్, డీజీఎం అశోక్, ఏజిఎంలు మధు, గొట్టం స్రవంతి, బోడ రాజు, గంప శ్రవంతి, కృష్ణ మోహన్, డిఆర్ ఓఎస్డీ విజయ కుమారి, వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# కల్లలవుతున్న యువత డాలర్ కలలు

## ఉపాధి, ఉద్యోగాల వేటలో మోసపోతున్న నేటితరం - కేంద్రం అసమర్థ విధానాలే దీనికి కారణం






న్యూఢిల్లీ,ఫిబ్రవరి 6(జర్నలిస్ట్ వార్త):

యువత డాలర్ కలలు కల్లలవుతున్నాయి. అమెరికా వెళ్లి నాలుగు రాళ్లు సంపాదించుకోవాలనుకున్న వారి ఆశలు గల్లంతవుతున్నాయి. దేశంలో ఉద్యోగాలు దొరక్క, ఉపాధి దక్కక విధిలేని పరిస్థితుల్లో లక్షలాది మంది ఉద్యోగాలు, ఉపాధి వెతుక్కుంటూ అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, దుబాయ్, గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. కొందరు ఏజెంట్ల చేతిలో మోసపోతున్నారు. అమెరికా లాంటి దేశాల్లో ట్రంప్ లాంటి వారు రావడంతో తట్టుబుట్టా సర్దుకోకుండానే తిరుగు టపా కట్టాల్సి వస్తోంది. ఇలాంటి ఘటనలు కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు. దేశంలో వనరులు ఉన్నా, చేసుకునేందుకు పనివున్నా, అవకాశాలు కల్పించకపోవడం వల్లనే ఈ దర్గతిఏర్పడుతోంది. దీనిపై పార్లమెంటు చర్చించాలి. తాజాగా మరోమారు అమెరికా కలలు కంటూ.. తమ కుటుంబాలకు మంచి జీవితం ఇద్దామనుకొని అక్కడికి వెళ్లిన వారి ఆశలు అడియాశలు లయ్యాయి. భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిపోయింది. ఈక్రమంలో వారి దీనగాథలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయులను అగ్రరాజ్యం ప్రత్యేక విమానంలో వెనక్కి పంపించింది. మొత్తంగా 104 మంది ఆ విమానంలో స్వదేశానికి చేరుకున్నారు. అక్రమమార్గంలో విదేశాలకు వెళ్లొద్దని కోరుతున్నా ఆవేదన వ్యక్తంచేశారు. భారత్‌కు చెందిన 104 మంది అక్రమ వలసదారులతో అమెరికా నుంచి బయలుదేరిన సైనిక విమానం బుధవారం అమృత్‌సర్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. ఇందులో అమెరికా వెనక్కి పంపిన వారిలో 33 మంది చొప్పున హరియాణా, గుజరాత్‌ల నుంచి, 30 మంది పంజాబ్ నుంచి, ముగ్గురేసి చొప్పున మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్‌ల నుంచి, ఇద్దరు చండీగఢ్ నుంచి ఉన్నారు. అమృత్‌సర్‌కు తీసుకొచ్చిన వారిలో 19 మంది మహిళలు, 13 మంది మైనర్లు ఉన్నారు. అమృత్‌సర్‌కు చేరుకున్న అక్రమ వలసదారులను పోలీసులు తనిఖీ చేసి, వారి వివరాలను పరిశీలించాక ఇళ్లకు పంపారు .దీంతో అమెరికాలో వర్క్ వీసా ఇప్పిస్తానని నమ్మబలికిన ఏజెంట్‌కు రూ.42 లక్షలు ఇచ్చి హర్విందర్ సింగ్ దారుణంగా మోసపోయాడు. ఆయనది పంజాబ్‌లోని హోషియాపూర్‌కు చెందిన తహ్లీ గ్రామం. తర్వాత వీసా రాలేదని చెప్పడంతో ఢిల్లీ నుంచి ఖతర్.. అక్కడి నుంచి బ్రెజిల్ వెళ్లి నానాయాతన పడుతూ అమెరికా వెళ్లాడు. ఇప్పుడు ట్రంప్ ఎఫెక్ట్‌తో ఉన్న డబ్బు పోయి, ఎక్కడ మొదలు పెట్టాడో అక్కడికే వచ్చి నిల్చున్నారు. దారాపూర్ గ్రామానికి చెందిన సుఖ్‌పాల్ సింగ్ కూడా ఇలాంటి దుస్థితినే ఎదుర్కొన్నారు. 15 గంటల పాటు సముద్ర ప్రయాణం చేసి, దాదాపు 45 కి.మీ. పర్వతమార్గంలో ముందుకెళ్లారు. 'ఎవరైనా గాయపడితే.. వారి పరిస్థితి అంతే. మిగిలేది మరణమే. దారివెంట ఎన్నో మృతదేహాలను చూశాం. ఇక కొద్దిసేపట్లో మెక్సికో సరిహద్దు దాటి అమెరికాలో అడుగుపెడతామనగా జలంధర్‌కు చెందిన ఓ వ్యక్తి అరెస్టు కావడంతో మా ప్రయణం అంతా వృథా అయింది. దాంతో మమ్మల్ని 14 రోజులపాటు చీకటి గదుల్లో బంధించారు. సూర్యుడు జాడే లేకుండా పోయింది. అక్కడ వేలాది మంది పంజాబీ కుటుంబాలకు చెందిన యువకులు, పిల్లలు కనిపించారు. అందరిదీ ఒక్కటే దుస్థితి. ఇలాంటి దుస్తితి ఎందుకన్నదే ప్రశ్న. మనదేశంలోనే మనం పనిచేసుకునే అవకాశాలు పెరగాలి. అప్పుడే దేశ ఆర్థిక పరిస్థితి కూడా పెరగగలదని ప్రభుత్వం గుర్తించాలి.